నిర్మాణంలో వున్న ఇళ్లను మార్చిలోగా పూర్తిచేయాలి

జిల్లాలో హౌసింగ్ కాలనీల సందర్శించిన గృహ నిర్మాణ సంస్థ ఎం.డి. రాజాబాబు

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లాలో నిర్మాణం ప్రారంభించిన ఇళ్లన్నింటినీ మార్చి నెలాఖరులోగా శతశాతం పూర్తిచేయాలని రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ ఎం.డి. పి.రాజాబాబు హౌసింగ్ ఇంజనీర్లను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాలను ఒక దశ నుంచి మరో దశకు నిర్ణీత కాలవ్యవధి ప్రకారం పూర్తిచేయాలని స్పష్టంచేశారు. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డి. రాజాబాబు గురువారం జిల్లాలో పర్యటించారు. విజయనగరం పట్టణ పరిధిలో గుంకలాంలోని ఇళ్ల కాలనీని సందర్శించి ఇళ్ల నిర్మాణ ప్రగతిని పరిశీలించారు. నెల్లిమర్లలోని జరజాపుపేట హౌసింగ్ కాలనీని సందర్శించి ఇంజనీర్లకు, గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి సూచనలు చేశారు. ఇళ్ల నిర్మాణంలో వున్న అవరోధాలను తెలుసుకొని వాటిని పరిష్కరిస్తామని చెప్పారు. గృహనిర్మాణ సంస్థ కార్యాలయంలో ఇ.ఇ.లు, డి.ఇ.లు, ఏ.ఇ.లతో ఇళ్లనిర్మాణంపై సమీక్షించారు.

నిధులు లభ్యతతో సమస్యల పరిష్కారానికి కృషి

మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి

విశాలాంధ్ర-బొబ్బిలి : కలెక్టర్ అంబేద్కర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వార్డు సందర్శన కార్యక్రమం పురపాలక సంఘం పరిధిలోగల విశ్వబ్రాహ్మణ వీధి, వైశ్య భవనం వెనుక మరియు దేవాంగుల వీధి ఏరియాలలో గురువారం మున్సిపల్ కమిషనర్ లాలం ఎల్. రామలక్ష్మి ఆధ్వర్యంలో వివిధ శాఖలకు చెందిన అధికారులతో వార్డు సందర్శన నిర్వహించారు. రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ మరియు ఇంజనీరింగ్ శాఖలకు సంబంధించిన అధికారులు ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి పౌష్టికాహారం ఏ విధంగా అందిస్తున్నది అక్కడ ఉన్న టీచర్లను అడిగితెలుసుకున్నారు. ఆంధ్రరత్న పాఠశాలలో మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందుతున్నది లేనిది పరిశీలించి పిల్లలకు వడ్డించే భోజనాన్ని స్వయంగా పరిశీలించారు. చిన్న బజారులో సిసి రోడ్డు మరియు సిసి కాలువలు వేయించాల్సిందిగా, విశ్వబ్రాహ్మణ వీధిలో ఉన్న ఐరన్ పోల్స్ ను తొలగించి వాటి స్థానంలో సిమెంట్ పోల్స్ వేయించాల్సిందిగా ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను నిధులు మంజూరును బట్టి అంచనాలు తయారు చేయించి పనులు పూర్తి చేస్తామని వార్డు ప్రజలకు మున్సిపల్ కమిషనర్ తెలియజేశారు .ఈ కార్యక్రమంలో పట్టణ టౌన్ ప్లానింగ్ అధికారి వరప్రసాద్, పాల్గొన్నారు.

నేడు మంచినీటి సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-రాజాం: రేగిడి వద్ద నాగావళి నది పరిధి లో గల మెయిన్ పంప్ హౌస్ దగ్గర తుఫాన్ ప్రభావంతో పిడుగులు పడి ట్రాన్స్ఫార్మర్ పేలిపోయింది. కావున పవర్ సప్లై నిలిచి వాటర్ పంపింగ్ నకు అంతరాయం కలిగింది. దీనిని సరిచేయుటకు టెక్నీషియన్ ను సంప్రదించామని, కావున, రాజాం మున్సిపాలిటీ నందు శుక్రవారం తాగునీటి సరఫరా జరుగుటకు కొంత సమయం పడుతుందని రాజాం మున్సిపల్ కమిషనర్ జె.రామప్పలనాయుడు తెలిపారు.

మాదకద్రవ్యాల మత్తును 'సంకల్పం'తో తరిమేద్దాం

డీఐజీ గోపీనాథ్ జట్టి

విశాలాంధ్ర-భోగాపురం : యువత ఆరోగ్యగంగా బలంగా ఉంటేనే మన దేశ భవిషత్ బాగుంటుందని విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి అన్నారు. జిల్లా ఎస్ పి వకుల్ జిందల్ ఆధ్వర్యంలో మిరకిల్ కళాశాల ఆడిటోరియంలో మాదక ద్రవ్యాల వినియోగంకు వ్యతిరేకంగా పోరాటం చేసేందుకు గాను "సంకల్పం" సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీఐజీ గోపీనాథ్ జట్టి, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి పాల్గొన్నారు. డిఐజి గోపీనాథ్ జెట్టి యువతను ఉద్దేశించి మాట్లాడుతూ యువతే మన దేశ భవిషత్ అని అన్నారు.ప్రస్తుత ప్రభుత్వం మాదక ద్రవ్యాల పూర్తిగా నివారించేందుకు కృషి చేస్తుందని అన్నారు. యువత ఎటువంటి మాదక ద్రవ్యాల జోలికి పోకుండా ఆరోగ్యంగా ఉండాలని పిలుపు నిచ్చారు. నైపుణ్యాలను మెరుగు పరచుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ మాదక ద్రవ్యాలను యువత జీవితాలలోకి రానీయకుడని ఆమె సూచించారు. మీరు ఉన్నత చదువులు చదివి మంచి ఉన్నత శిఖరాలకు చేరాలని మీ తల్లితండ్రులు ఎంతో కష్టపడుతున్నారని వారి ఆశలు అడియాసలు చేయొద్దని హితవుపలికారు. ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ ఒత్తిడి నుంచి ఉపసమనం కోసం కొందరు, స్నేహితుల ప్రోద్బలమ్ తో కొందరు మాదక ద్రవ్యాలకు బానిసలౌతున్నారని పేర్కొన్నారు. ఒక్కసారి మాదక ద్రవ్యాలు వినియోగిస్తే వాటినుంచి బయటపడటం చాల కష్టమన్నారు. మాదక ద్రవ్యాలు కలిగి ఉన్నా, సరఫరా చేసిన 20 సంవత్సరాలు జైలు శిక్ష తప్పదన్నారు. మాదక ద్రవ్యాలు సరఫరా చేస్తున్న వారిని వదిలేది లేదని హెచ్చరించారు. మాదక ద్రవ్యాల వినియోగంకు వ్యతిరేకంగా యువతలో మార్పు కోసం "సంకల్పం" అనే కార్యక్రమాన్ని జిల్లా అంతటా పెద్ద ఎత్తున చేపడుతున్నామని తెలిపారు. గ్రామాల్లో కి విస్తరించిన ఈ మహమ్మారిని కూకటి వేళ్ళతో పెకిలించడానికి అందరు సహరించాలని కోరారు. అనంతరం మాదక ద్రవ్యాల గురించిన సమాచారాన్ని అందించేందుకు కళాశాలలో డ్రాప్ బాక్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మిరకిల్ చైర్మన్ లోకం ప్రసాద్, ఈ కార్యక్రమంలో మిరాకిల్ సీఈఓ లోకం ప్రసాదరావు. ప్రభుత్వ సైక్రియాటి హెచ్ ఓ డి డాక్టర్ మల్లిక, డీఎస్పీ ఎం శ్రీనివాసరావు, పి శ్రీనివాసరావు. మిరాకిల్ ఇంజనీరింగ్ కాలేజ్ డీన్ డాక్టర్ బి శ్రీనివాసరావు,,ప్రిన్సిపల్ డాక్టర్ అర్జున్ రావు, సీఐలు, ఎస్సైలు, మిరాకిల్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు

మెగా జాబ్ మేళాలో 1260 మంది ఎంపిక

విశాలాంధ్ర -భోగాపురం: మిరాకిల్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం మెగా జాబ్ మేళాలో 1260 మంది అభ్యర్థులు ఎంపిక అయ్యారని నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం నాగ మాధవి తెలిపారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని మాట ఇవ్వడం జరిగింది. నిరుద్యోగం అరికట్టడానికి మొదటి అడుగు వేశామన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో 29 కంపెనీలు పాల్గొనగా, మొత్తం 5800 మంది నిరుద్యోగులు హాజరయ్యారన్నారు. వారిలో 1260 మంది అభ్యర్థులు ఎంపికయ్యారని తెలిపారు. మిరాకిల్ సాఫ్ట్ వేర్ సీఈవో లోకం ప్రసాద్ మాట్లాడుతూ యువతలో నైపుణ్యాలను పెంచి ఉద్యోగ కల్పనకు కృషిచేస్తామని ఈ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగు తుందన్నారు. అనంతరం ఆయన చేతులమీదుగా 70 మంది అభ్యర్థులకు ఎంపిక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఏ కళ్యాణ చక్రవర్తి, జిల్లా ఉపాధి కల్పన అధికారి డి అరుణ, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి టి భాస్కరరావు నైపుణ్యాభివృద్ధి సిబ్బంది పాల్గొన్నారు.

నగర పరిధిలో పోస్టర్లు, ఫ్లెక్సీలు పెట్టరాదు

కమిషనర్ నల్లనయ్య

విశాలాంధ్ర-విజయనగరం: విజయనగరం నగర పరిధిలో ఎక్కడా పోస్టర్లు గాని, ఫ్లెక్సీలు గాని ఏర్పాటు చేయరాదని విజయనగరం నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య స్పష్టం చేశారు. ఈ మేరకు గురువారం ఆయన థియేటర్ అసోసియేషన్ ప్రతినిధులతోను కోచింగ్ సెంటర్లు, విద్యాసంస్థల ప్రతినిధులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టర్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దే క్రమంలో ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. మన నగరాన్ని మనమే అందంగా రూపుదిద్దుకోవాలని అన్నారు. అందువల్లనే నగర వ్యాప్తంగా పోస్టర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయరాదని స్పష్టం చేశారు. సినిమా థియేటర్ల వద్ద పోస్టర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయరాదని చెప్పారు. సినిమాలు విడుదల సందర్భంగా కూడా ఎక్కడ బయట ఫ్లెక్సీలు, పోస్టర్లు ఏర్పాటు చేయకూడదన్నారు. అలాగే విద్యాసంస్థలు, కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు పోస్టర్లు ఫ్లెక్సీలు పెట్టరాదన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సామాజిక మాధ్యమాలలో తమ యొక్క సంస్థల ప్రచారాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఫ్లెక్సీలు వల్ల పర్యావరణానికి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని అందువల్ల నగరవ్యాప్తంగా ఫ్లెక్సీలు పోస్టర్లు నిషేధిస్తున్నట్లు తెలిపారు.అధీకృత హెూర్డింగుల్లో తప్పా రోడ్లపై కర్రలు పాతి వాటికి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకూడదన్నారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా పోస్టర్లు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినట్లయితే అట్టి వారిపై అపరాధ రుసుములు విధిస్తామన్నారు. అలాగే ఇదివరకే అతికించిన పోస్టర్లను ఏర్పాటు చేసిన వారితోనే తొలగించి వస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ అమ్మాజీ రావు, ఫిలిప్ పాల్గొన్నారు.

రహదారి చూపించండి.. ఆర్‌వోబి నిర్మించండి ...

-చీపురుపల్లి ఆర్‌ఓబి వద్ద ప్రజల ఆందోళన -పోలీసులజోక్యంతో దిగొచ్చిన అధికారులు

రహదారి చూపించి నిర్మాణం చేపడతాం : అధికారుల హామీ

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి పట్టణంలోని జి.అగ్రహారం సమీపమున నూతనముగా నిర్మించుచున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ స్థలం వద్ద అదేమార్గంలో నిత్యం ప్రయాణిస్తున్న సుమారు పది గ్రామాల ప్రజలు విద్యార్థులు వ్యాపారస్తులు గురువారం ఆందోళన చేపట్టారు. చీపురుపల్లి పట్టణంలోని జి అగ్రహారం వద్ద నిర్మించుచున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం నిమిత్తము గుత్తేదారు చేపట్టిన రిటర్నింగ్ వాల్స్ అందుకు సంబంధించిన పునాది గొయ్యిలతో అదే మార్గం గుండానిత్యం ప్రయాణం చేస్తున్న పలు గ్రామాల ప్రజలు విద్యార్థులు వ్యాపారులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని గురువారం ఆందోళన చేపట్టారు. ఇదే మార్గం గుండా నిత్యము విద్యార్థులు తమ చదువులు నిమిత్తము పాఠశాలకు కళాశాలలకు వెళ్తుంటారు. ఇదే మార్గం ద్వారా గత కొన్ని సంవత్సరాలుగా చీపురుపల్లి కి చెందిన రిక్షా కాలనీ కొత్త అగ్రహారం పాత అగ్రహారం ఏనుగువలస మందిరవలస వెదుళ్ళ వలస యాడిక. ఆకులపేట తదితర గ్రామాల నుంచి నిత్యము తమ తమ జీవనోపాధి కోసం రాకపోకలు సాగిస్తూ ఉంటారు... ఆయా గ్రామాల ప్రజలకు ఏ కష్టం వచ్చినా ఆసుపత్రికి తీసుకువెళ్లాలన్నా. అత్యవసర పరిస్థితుల్లో 108 ద్వారా చికిత్స పొందాలన్నా ఇదే మార్గం తప్ప వేరే మార్గం లేకపోవడంతో భవిష్యత్తులో ఆయా గ్రామాల ప్రజల ప్రజల యొక్క ప్రాణాలకు ఏ ముప్పు వాటిల్లుతుందో అని ఆందోళనను చేస్తున్నారు. కొత్త అగ్రహారంలో గల ప్రభుత్వ జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు కూడా అదే మార్గం ద్వారా పాఠశాలకు వెళ్తున్నారు. రైల్వే అధికారులు చేపట్టిన రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం వలన రహదారి స్తంభించి పోయినట్లయితే భవిష్యత్తులో ఎన్నో రకాలుగా ఇబ్బందులు పడక తప్పదని తమ తమ గ్రామాలకు రహదారిని చూపించి, రైల్వే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని అంతవరకు బ్రిటి నిర్మాణాన్ని చేపట్టనివ్వమని ఆందోళనకారులు భీష్మించుకున్నారు. దీంతో చీపురుపల్లి పోలీసులు జోక్యం చేసుకొని ఇక్కడ నెలకొన్న సమస్యలను, సంబంధిత అధికారులను పిలిపించి, ఇటు ఆందోళనకారులు అటు అధికారులతో చర్చించి సమస్య పరిష్కారమునకు కృషి చేశారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం అధికారులు ఆయా గ్రామాలకు అవసరమైన రహదారిని చూపించి ఆ తర్వాతనే రైల్వే బ్రిడ్జి నిర్మాణం చేపడతామని హామీ ఇవ్వడంతో ఆందోళనకారులు తమ ఆందోళనను విరమించారు.. ఈ కార్యక్రమంలో కొత్త అగ్రహారం వైయస్సార్సీపి నాయకుడు పతివాడ రాజారావు పలు గ్రామాల ప్రజలు విద్యార్థులు వ్యాపారస్తులు పాల్గొన్నారు.

సీతం కళాశాలలో స్మార్ట్ ఇండియా హేక్‌థాన్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలోని సీతం కళాశాలలో స్మార్ట్ ఇండియా హేకథాన్ (యస్ఐహెచ్) నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఇండియాలో వివిధ విభాగాలలో ఉన్న సమస్యలు ను ఆధారంగా చేసుకొని వాటికీ సీతం కళాశాల విద్యార్థులు పాల్గొని చాలా సమస్యల పట్ల వాళ్ళ తరహాలో సలహాలు, సమాధానాలు ఇవ్వటం జరిగింది. ఇందులో ముఖ్యమైన వి ఎంపిక చేసి ఎస్ ఐ హెచ్‌మినిస్టర్ అఫ్ ఎడ్యుకేషన్‌లో 20 ప్రశ్నలకు, సలహాలు, సమాధానాలు అప్లోడ్ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్.వై.మురళీకృష్ణ (జీవిపి), డాక్టర్ జె. భాస్కర్ రావు(జీవిపి), డైరెక్టర్ డాక్టర్ యమ్. శశిభూషణరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ డి వి రామమూర్తి, డాక్టర్ వై నరేంద్ర (డీన్ ఆర్ &), హెచ్‌ఓడిఎస్, స్టాఫ్, స్టూడెంట్స్ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే జన్మదినోత్సవం సందర్భంగా రామతీర్థంలో పూజలు

విశాలాంధ్ర -నెల్లిమర్ల: మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పల నాయుడు జన్మది నోత్సవాన్ని పురస్కరించుకుని నెల్లిమర్ల వైసిపి నాయకులు రామతీర్థం రామస్వామి దేవస్థానంలో గురువారం పూజలు నిర్వహించారు. జెడ్పీటీసీ గల సన్యాసినాయుడు, నెల్లిమర్ల నగరపంచాయతీ వైసిపి అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారి వైకుంఠం, వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, ఎస్సీసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రేగాన శ్రీనివాసరావు, మద్దిపాడు వాసు, జెసిఎస్ కన్వీనర్ మజ్జి గణేష్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ బడ్డుకొండ మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఆ రాముని ఆశీస్సులు ఆయనపై ఉండాలని కోరారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి అభిమానులకు పంచి పెట్టారు.

వెంకట్రావుని పరామర్శించిన ఎమ్మెల్యే బేబీ నాయన



విశాలాంధ్ర-మెంటాడ: ఇటీవల కాలంలో మండలంలో గల గుర్ల తమ్మి రాజుపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ చలుమూరి అప్పలనాయుడు సతీమణి చలుమూరి నారాయణమ్మ మృతిచెందడంతో టిడిపి మండల అధ్యక్షులు ఆయన కుమారుడు చలుమూరి వెంకట్రావు కుటుంబాన్ని పలువురు పరామర్శిస్తున్నారు. విషయం తెలుసుకున్న బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన, టిడిపి నాయకులుమాజీ యం.యల్.ఏతెంటు లక్ష్మీనాయుడు గురువారం వెంకట్రావు కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం వెంకట్రావు వారిని తదుపరి జరిగే కార్యక్రమంనకు ప్రేమతో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గద్దె అన్నవరం గొర్లి ముసలి నాయుడు మేడపల్లి ఎంపీటీసీ రెడ్డి ఎర్నాయుడు మాజీ వైస్ సర్పంచ్ చొక్కాకు సన్యాసినాయుడు పల్లె సింహాద్రి రెడ్డి రాజు గోపాల్ పడాల గంగులు కొరిపిల్లి అప్పలరాజు వసాది సతీష్ పలువురు తెలుగుదేశం పార్టీ నేతలు పాల్గొన్నారు.

పాత్రికేయునికి కొండ్రు జగదీష్ పరామర్శ

విశాలాంధ్ర-రాజాం: ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై రాజాం కేర్ హాస్పిటల్ లో శాస్త్ర చికిత్స చేయించికున్న సీనియర్ పాత్రికేయులు పెంకి వెంకట్రావు ను రాజాం నియోజకవర్గ ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ సోదరుడు కొండ్రు జగదీష్ పరామర్శించి, ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట టిడిపి నాయకులు గురువాన నారాయణరావు, పొట్నూరు లక్ష్మణరావు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

వినాయ నిమజ్జనోత్సవంలో కొట్లాట

- పదిమందికి గాయాలు.. ఆస్పత్రిలో చేరిక

- నెల్లిమర్ల రామతీర్థం జంక్షన్లో అర్ధరాత్రి ఘటన

విశాలాంధ్ర-నెల్లిమర్ల: నెల్లిమర్ల నగర పంచాయతీ రామతీర్థం జంక్షన్ లోని వినాయక నిమజ్జనోత్సవంలో బుధవారం అర్ధరాత్రి కొట్లాట చోటు చేసుంది. వినాయక నిమజ్జనోత్సవంలో రెండు వార్డులకు చెందిన యువకులు సినిమా తరహాలో కర్రలతో కొట్టుకున్నారు. ఈ కొట్లాటలో పదిమందికి పైగా స్థానికులు గాయపడ్డారు. గాయపడిన వారిలో 9వ వార్డు కౌన్సిలర్ బూర సుజాత, ఆమె భర్త సత్యనారాయణ, పిల్లలు కూడా ఉన్నారు. రామతీర్థం జంక్షన్లో ఉన్న 8, 9 వార్డులకు చెందిన యువకుల మధ్య చోటుచేసుకున్న వివాదం ఈ కొట్లాటకు దారితీసింది. ఊరేగింపు సమయంలో ప్రారంభమైన గొడవ పెద్దల చొరవతో ఆగింది. అయితే నిమజ్జనం అనంతరం అర్ధరాత్రి 2 గంటల ప్రాంతంలో యువకులు కర్రలతో కొట్లాటకు దిగారు. అడ్డుకునేందుకు ప్రయత్నిం చిన కౌన్సిలర్ కుటుంబాన్ని కర్రలతో కొట్టారు. ఈ కొట్లాటలో 8వ వార్డుకు చెందిన పలువురికి కూడా గాయాలుకావడంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేరారు. గాయపడిన కౌన్సిలర్ సుజాత, ఆమె భర్త సత్యన్నారాయణ, పిల్లలిద్దరూ స్థానిక మిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

గొర్రిపాటి బుచ్చప్పరావు పేరును పునరుద్ధరించాలి



విశాలాంధ్ర-గంట్యాడ : తాటిపూడి రిజర్వాయర్ కోసం ఎంతో కృషిచేసిన గొర్రెపాటి బుచ్చప్ప రావు పేరుని పునరుద్ధరించాలని గురువారం మధ్యాహ్నం గంట్యాడ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీపీ పీరు బండి హైమావతి జడ్పిటిసి సభ్యులు వర్రీ నరసింహమూర్తి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పీరు బండి జైహింద్ కుమార్ వైసిపి గంట్యాడ మండల అధ్యక్షుడు అప్పారావు ఎంపీటీసీలు సర్పంచులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు వైసీపీ ప్రభుత్వంలో తాటిపూడి రిజర్వాయర్కు గొర్రెపాటి బుచ్చప్పరావు జలాశయంగా నామకరణం చేసి ప్రభుత్వం జీవో కూడా విడుదల చేయడం జరిగిందన్నారు ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం ఆ జీవో రద్దుచేయడం ఈ ప్రాంత వాసులను అవమానించడమేనని అన్నారు ఇప్పటికైనా వెంటనే ప్రభుత్వం స్పందించి తాటిపూడి జలాశయానికి గొర్రిపాటి బుచ్చప్పరావు జలాశయంగా పునరుద్ధరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

పెరుమాలి హైస్కూల్లో మండల స్థాయి క్రీడా పోటీలు

విశాలాంధ్ర -తెర్లాం: మండలంలో గురు వారం పెరుమాలి జిల్లా పరిషత్ హైస్కూల్లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీదేవి నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ ఎస్ హేమలత, మండల ఉపాధ్యక్షులు పి.రమాదేవి, ఎంఈఓ జె.త్రినాధ రావుచే ప్రారంభించారు. మండలం లో వివిధ స్కూల్లో చదువుచున్న 300మంది క్రీడాకారులు పాల్గొన్నారు. 07 క్రీడాంశంలో అండర్-14, అండర్-19 విభాగములలో బాల బాలికలకు ఈ క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది. అనంతరం ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీదేవి మాట్లాడుతూ, విద్యార్థుల క్రీడా స్ఫూర్తితో పాల్గొని ప్రతిభ కనబరిచి భవిష్యత్తులో కూడా రాణించాలని ఆమె ఆకాంక్షించారు. మండల విద్యాశాఖ అధికారి జే త్రినాథ్రావ్ మాట్లాడుతూ విద్యార్థుల క్రీడా నైపుణ్యాల అభివృద్ధికి ఈ క్రీడలు దోహదం చేస్తాయని వివరించారు. ఈ క్రీడలలో గెలుపొందిన వారు నియోజకవర్గస్థాయిలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ స్కూల్స్ వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వరద బాధితులకు ప్రైవేటు పాఠశాలల విరాళం

విశాలాంధ్ర-రాజాం: రాజాం నియోజకవర్గం ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్, యాజమాన్యాలు ఉపాధ్యాయులు, విద్యార్థులు వరద బాధితులు సహాయనిధిలు రూ.1,60,300 సమకూర్చి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని సింహాచలం రాష్ట్ర గౌరవాధ్యక్షులు మెట్ట జనార్ధన్ రావు ఉత్తరాంధ్ర అధ్యక్షులు ఇనుపల గణపతి రావు విజయనగరం జిల్లా అధ్యక్షులు గట్టి పాపారావు కి రాజాం నియోజకవర్గం అధ్యక్షులు కొయ్యను సత్యనారాయణ కార్యదర్శి నడికుప్పల తారకేశ్వరరావు రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్ కెల్లా మన్మధరావు గౌరవాధ్యక్షులు బసవరాజు మాస్టర్ జిల్లా ఉపాధ్యక్షులు బెవరా ఈశ్వరరావు వరద బాధితులు సహాయ నిధికి అందజేశారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-డెంకాడ: డెంకాడ మండలంలోని డెంకాడ గ్రామంలో నెల్లిమర్ల మాజీ శాసనసభ్యులు బడ్డుకొండ అప్పలనాయుడు పుట్టినరోజు సందర్భంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రొంగలి కనక సింహాచలం వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్ముునాయుడు ఆధ్వర్యంలో నెల్లిమర్ల మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ నెల్లిమర్ల నియోజకవర్గం డెంకాడ మండల అభివృద్ధికి కృషి చేసిన బడ్డుకొండ అప్పలనాయుడు మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని కోరారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పిటిసి బడుకొండ లక్ష్మి పార్టీ సీనియర్ నాయకులు పార్టీ నాయకులు సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు మరియు తదితరులు వివిధ పంచాయతీల నుంచి అధిక సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు మరియు యువకులు పాల్గొన్నారు.

సీతంలో ప్రారంభమైన రోబోటిక్స్ వర్క్‌షాప్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో సిక్స్ సెన్సెస్ ఆఫ్ రోబోట్స్అనే అంశంపై మూడురోజుల పాటు జరిగే కార్యశాల గురువారం ప్రారంభించారు. రోటోయిన్ సంస్థ తోడ్పాటు తో నైజీరియన్ దేశానికి క చెందిన రోబోటిక్ యంత్రాల నిపుణులు రహీమ్ క్యూడస్స్ ట్రైనర్ గా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందులో విద్యార్థులు వివిధ సెన్సర్లను ఉపయోగించి కోడింగ్ ద్వారా రోబోట్‌లను రూపొందించడంలోను, రోబోటిక్స్‌లో సెన్సార్ల ప్రాముఖ్యతను, వాటి వినియోగాన్ని తెలుసుకుంటారన్నార. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి. రామమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు నేర్చుకునేందుకు వీలు గా హాండ్స్ ఆన్ ఎక్సపీరియన్స్ పద్ధతి లో రోబోలు పనితీరు తెలుసుకోవడానికి ఇటువంటి కార్యశాలలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలియజేశారు. మెకానికల్ విభాగాధిపతి వెంకటలక్ష్మి మాట్లాడుతూ కార్యశాల ముఖ్య ఆవశ్యకత ను వివరిం చారు. అలాగే సీతం ఇంజనీరింగ్ పూర్వ విద్యార్థి కె.కిరణ్ రోబోఆయన్ సంస్థ ద్వారా ముఖ్యఅతిథిగా విచ్చేయడం ఆనందదాయకం అన్నారు. అలాగే ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి సహాయ సహకారాలు అందించిన ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినం దించారు. ఈ కార్యక్రమంలో మొదటి సంవత్సరం విభాగాధిపతి శ్రీలత, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మేలైన పద్ధతులతో రైతులకు అధిక దిగుబడి

ఏడిఏ మజ్జి శ్యాంసుందర్

విశాలాంధ్ర-బొబ్బిలి : పొలంబడీ కార్యక్రమంలో రైతులు మేలైన యాజమాన్య వద్దతులతో అధిక దిగుబడి పొందవచ్చు ఏడిఏ మజ్జి శ్యాంసుందర్ పిలుపు నిచ్చారు. మండలం కారాడ గ్రామంలో ఏడిఏ మజ్జి శ్యాంసుందర్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు.ప్రధానంగా వరి పంటలో చిరుపొట్టదశలో వాడుకోవలసిన ఎరువుల వాడకం తూఫాన్ అనంతరం కనిపించే తెగుల మీద అవగాహనపై ఏడిఏ మజ్జి శ్యాంసుందర్ రైతులకి అవగాహన కల్పించారు. ప్రస్తుతం చిరు పొట్ట దశలో ఎకరానికి 30 కేజీలు యూరియా,25 కేజీలు పొటాష్ వేసుకోవాలని. అలాగే పొట్టకుళ్ళు తెగులు లేదా పొడ తెగులు కి ముందుగా గానీ వచ్చిన తరువాత కానీ.. హెక్సకోనాజోల్ అనే శిలీంద్రణాసిని ఎకరానికి 500 ఎం ఎల్ చొప్పున పిచికారీ చేయాలని, తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకురాళ్ళు మూడడ్ల సంతోషి, పెంట లత తదితరులు పాల్గొన్నారు.

గంట్యాడ మండల పరిషత్ అత్యవసర సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-గంట్యాడ : మండల పరిషత్ అత్యవసర సర్వసభ్య సమావేశము గురువారం మధ్యాహ్నం ఎంపీపీ పీరు బండి హైమావతి అధ్యక్షతన జరిగింది ఎంపీడీవో భవాని అభివృద్ధి పనుల వివరాలను సభ్యులకు చదివి వినిపించారు. గంట్యాడ మండలంలో 36 గ్రామపంచాయతీలలో ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టనున్న పనులకు సంబంధించి గ్రామసభలో ఆమోదం పొందిన 3205 పనులకు గురువారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశంలో జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పీరు బండి జైహింద్ కుమార్ జడ్పిటిసి సభ్యులు వర్రి నరసింహమూర్తి ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.

దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించుకోవాలి...

ఏపిజిఈఏ తీర్మానం

విశాలాంధ్ర-చీపురుపల్లి: ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ లో దీర్ఘకాలికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించుకోవాలని ఆ సంఘ కార్యవర్గం నిర్ణయించింది.. గురువారం నాడు చీపురుపల్లి ప్రెస్ క్లబ్ వద్ద సంఘ కార్యవర్గ ముఖ్య నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏపీ జీ ఇఏ చీపురుపల్లి తాలూకా అధ్యక్షులు పిన్నింటి హరి సంఘ సభ్యుల ఉద్దేశించి మాట్లాడారు. ఉద్యోగులకు సంబంధించి పి.ఆర్.సి, ఐ ఆర్ లు మంజూరు కావాల్సి ఉన్నప్పటికీ నేటి వరకు అవి మంజూరు కావడం లేదంటూ ఆయన వివరించారు. అదేవిధంగా సచివాలయ ఉద్యోగుల సమస్యలను కూడా సంఘం తరపున ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఈ సందర్భంగా ఆయన తీర్మానించారు. అంతేకాక సంఘంలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి కృషి జరపాలన్నారు. అదేవిధంగా సంఘ అభివృద్ధి కొరకు ముందస్తు ప్రణాళికలను కూడా సిద్ధం చేసుకోవడానికి ఈ సందర్భంగా ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి గిడిజాల లక్ష్మునాయుడు,ప్రధానకార్యదర్శి ప్రసాద్, సంఘ అసోసియేటెడ్ ప్రెసిడెంట్ జరజాన అచ్చుతరావు కార్యవర్గసభ్యులు చింతరామకృష్ణ, ఆల్తివెంకటమ్మ, చందకశ్రీను, రామమోహన్, ఈశ్వరరావు, క్రిష్ణకాంత్, వరప్రసాద్రావు తదితరులు పాల్గొని వారి అమూల్యమైన సలహాలు అందజేసారు.

ఎమ్మెల్యే పిలుపుతో ఏపీ సీఎం సహాయనిధికి చేరుతున్న విరాళాలు

విశాలాంధ్ర -బొబ్బిలి : పట్టణ మెప్మా రిసోర్స్ పర్సన్స్ తమవంతుగా 9వేల రూపాయలు నగదు మరియు ప్రతి ఇంటికి వెళ్లి మెప్మా రిసోర్స్ పర్సన్స్ సంఘ సభ్యులు సేకరించిన ఐదు టన్నులు బియ్యాన్ని విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి కొరకు ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన)కి మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి చేతుల మీదుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బేబీ నాయన కు అందజేసారు. ఎమ్మెల్యే బేబీ నాయన విరాళాలు అందజేసిన మెప్మా సిబ్బంది కి కృతజ్ఞతలు తెలిపారు.

విశాలాంధ్ర
పేజి : 2
విజయనగరం
శుక్రవారం 20, సెప్టెంబర్ 2024

ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం కృషి విజ్ఞాన కేంద్రం

విశాలాంధ్ర-మెరకముడిదాం :మండలంలో రస్తుకుంటూ బాయ్ వారు నూనె గింజలు మరియు అపరాలు లో సామూహిక ప్రధమ శ్రేణి ప్రదర్శన క్షేత్రాలు ద్వారా మినుములు మరియు వేరుశెనగ లో అధిక దిగుబడి ని ఇచ్చే రకాలను పంపిణీ చేశారు. సోమలింగపురం, మెరకముడిదాం మండలం లో రైతులకు మినుముల లో ఎల్ బి జి 884,ఎల్ బి జి 904 అనే రకాలను, వేరుసె న గ లో టి సి జి ఎస్ 1694 పంపిణీ చేసినట్లు, వాటిలో పాటించ వాల్సిన యాజమాన్య పద్ధతలు గూర్చి వివరించి నట్లు , తద్వారా అధిక దిగుబడులను పొందాలని సమనవ్య కర్త డాక్టర్ దుర్గ తెలిపారు. కార్యక్రమంలో కె వి కె సిబ్బంది, శ్రవంతి, శ్రీనివాస రాజు, విహారి, సుష్మిత , 30 మంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ వసతిగృహాలను జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-విజయనగరం: విజయనగరం పట్టణంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలను జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి కే.విజయ కళ్యాణి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు.సంక్షేమ వసతి గృహలోపాలను గుర్తించి,వాటిని చక్కదిద్దాలని సంబంధిత సంక్షేమాధికారులకు ఆదేశించారు. విజయనగరం కాటవీధిలో ఉన్న సాంఘిక సంక్షేమ బాలుర వసతిగృహంతో పాటు బాబామెట్ట లో ఉన్న సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని ఆకస్మికముగా సందర్శించి తనిఖీ చేసినారు. కాటవీధిలో ఉన్న ఎస్సీ బాలుర వసతి గృహంలో మరుగుదొడ్లు పరిశుభ్రంగా లేవని తలుపులు సరిగ్గా లేవని గుర్తించారు. భవనము శిథిలావస్థకు చేరుకున్నట్లు గమనించారు. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు భవనము వర్షానికి లీక్ అవుతున్నట్లు వార్డెన్ తెలియజేసారు. బాలురు నిద్రపోవడానికి నిద్రపోవడానికి తుప్పు పట్టిన ఐరన్ మంచాలే వినియోగిస్తున్నట్లు గమనించారు. సంబంధిత హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ను ప్రశ్నించగా ఉన్నత అధికారులకు తెలియజేశామని వివరించారు.ఈ విషయంపై ఉన్నతాధికారులకు తెలియజేస్తానని హాస్టల్ వెల్ఫేర్ కు తగిన సూచనలను జారీ చేశారు. తదుపరి బాబా మెట్టలో ఉన్న ఎస్సీ బాలికల వసతి గృహాన్ని సందర్శించారు. అక్కడ బాలికలకు సరిపడా బాత్రూములు లేనట్లు గుర్తించారు బాలికలకు అందుతున్న ఆహారము మెనూకు సంబంధించి వివరాలను హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పద్మావతిని అడిగి తెలుసుకున్నారు హాస్టల్లో ఉన్న బాలికలతో మాట్లాడి వారికి సరియైన సదుపాయాలు,వైద్య సదుపాయాలు అందుతున్నాయా లేదా వారిని అడిగి తెలుసుకున్నారు.బాలికల వసతి గృహంలో మరుగుదొడ్లు ఎప్పటికి అప్పుడు శుభ్రంగా ఉంచాలని తెలియజేశారు.హాస్టల్ అద్దె గృహంలో ఉంటున్నట్టు తెలుసుకున్నారు. దీనికి సంబంధించి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కు తగిన సూచనలు ఇచ్చారు మెనూ ప్రకారము బాలికలకు ఆహారము అందుతున్నదా లేదా అని బాలికలను అడిగి తెలుసుకున్నారు.ఏమైనా అసౌకర్యాలు ఇబ్బందులు ఉన్న యెడల జిల్లా న్యాయ సేవా అధికార సంస్థకు నేరుగా లేదా టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు సంప్రదించవచ్చునని తెలియజేశారు. రెండు హాస్టల్లో ఉన్న వంట

గదులను పరిశీలించారు. హాస్టల్లో ఉన్న అసౌకర్యాలు ఇబ్బందులను గూర్చి న్యాయ సేవ అధికార సంస్థ సంప్రదించవచ్చని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఎప్పుడు మీకు తోడుగా ఉంటుందని తెలియజేశారు.

ఘనంగా తాడ్డె చంద్రశేఖర్ చందు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-మెరకముడిదాం : మండలం లో గర్భం పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు తాడ్డి చంద్రశేఖర్ (చందు) జన్మదిన వేడుకలు గురువారం నాడు ఆయన స్వగ్రామంలో అభిమానులు నడుమ ఘనంగా జరిగాయి. మండల నలుమూలలు నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు విచ్చేసి చందుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం నుండి 1:00 వరకు ఆయన స్వగృహం వద్ద కోలాహలంగా నిర్వహించడం జరిగింది. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానుల మధ్య కేక్ కట్ చేసారు. కేకును అభిమానులు ఆయనకు తినిపిస్తూ, కేకును పంచుకొని జన్మదిన వేడుకలు ఆనందంగా జరుపుకున్నారు.

మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి కి ధన్యవాదాలు

విశాలాంధ్ర -విజయనగరం టౌన్: క్షత్రియ కళ్యాణమండపంలో క్షత్రియ పరిషత్ ఏర్పాటుచేసిన పత్రికా సమావేశం లో అధ్యక్ష, కార్యదర్శులు పెన్మత్స సీతా రామారాజు, సాగి సీతారామరాజు లు మాట్లాడుతూ గడచిన ఎన్నికలలో భాగంగా కూటమి ప్రభుత్వం మేనిఫెస్టో లో పెట్టిన విధంగా భోగాపురం అంతర్జాతీయ ఎయిర్పోర్ట్లో మన్యంవీరుడు అల్లూరి సీతారామ రాజు పేరు పెడతామని ప్రకటించి క్యాబినెట్ సమావేశం లో ఆ మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి కి ధన్యవాదాలు తెలియజేశారు. జూలై 4 వ తేదీ 2023 లో విజయవాడ లో జరిగిన అల్లూరి 125 వ జయంతి వేడుకలలో అప్పటి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు ని క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర కన్వీనియర్ గొట్టుముక్కల రఘురాజు కో కన్వీనియర్ బుద్ధరాజు శివాజీ జిల్లా కన్వీనియర్ కె ఆర్ కె రాజు లు మూడు ప్రతిపాదనలు పెట్టి వాటిని వెంటనే అదే సభలో చంద్రబాబు నాయుడు ప్రకటించే విధంగా కృషి చేయటం జరిగిందని గుర్తు చేసారు.భోగాపురం ఎయిర్పోర్ట్ కి అల్లూరి సీతారామ రాజు పేరు పెట్టాలి అని ,రెండవది రాజధాని విజయవాడ లో క్షత్రియులకి అల్లూరి స్మృతివనం ఏర్పాటు చేయాలని ,నిరుపేద క్షత్రియులకి కార్పొరేషన్ ఏర్పాటు చేసి కనీసం సంవత్సరానికి 50 కోట్ల రూపాయలతో నిధి ఏర్పాటు చేయల నీ కోరారు. ట్రెజరర్ రామ రాజు మాట్లాడుతూ భోగాపురం ఎయిర్పోర్ట్ లో ఒక టెర్మినల్ కి స్వర్గీయ పీవీజీ రాజు పేరు పెట్టాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశం లో యూత్ పరిషత్ అధ్యక్షులు ఈ శేఖర్‌రాజు, కార్యదర్శి కె లక్ష్మీపతి వర్మ , క్షత్రియ కార్పొరేషన్ సాధన సమితి జిల్లా కన్వీనియర్ కె ఆర్ కె రాజు జీ ఎస్ ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

కొట్టిశలో అన్న సంతర్పణ

విశాలాంధ్ర -వంగర: వినాయకచవితి ఉత్సవాల్లో బాగంగా మండలంలో కొట్టిశ గ్రామంలో అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. గురువారం నాటికి 13వ రోజు ఉదయం నుండి ఘనంగా పూజలు చేశారు. అనంతరం అన్న దాన కార్యక్రమం జరిపించారు. ఎంపీపీ సురేష్ ముఖర్జీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఈ రోజు రాత్రికి వినాయక నిమజ్జనం చేపట్టనున్నారు. కార్యక్రమంలో వంగర ఎంపీపీ ఉత్తరావెల్లి సురేష్ ముఖర్జీ వివిధ గ్రామ ఎంపీటీసీ లు, సర్పంచులు భక్తులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 8వ తరగతి విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర-శృంగవరపుకోట : శృంగవరపుకోట మండలం కొట్టాం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ లో 8 వ తరగతి చదువుతున్న విధ్యార్ధినీ, విద్యార్థులు కు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి హెడ్ మాస్టర్ %ూ%. విజయ రామ్ కుమార్ గారు అధ్యక్షత వహించారు. ట్రస్ట్ చైర్మన్ గొంప వెంకట రావు, పూర్వ విద్యార్థులు బండారు జగన్నాథం, రెడ్డి రమణ , రెడ్డి అప్పల సత్యనారాయణ ఇతర ఉపాధ్యాయులు చేతులు మీదుగా విద్యార్థినీ విద్యార్థులు కు ఈ స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు అంతా ప్రణాళికా బద్ధంగా కష్టపడి 100% మార్కులు సాధించి , తల్లిదండ్రులు కు, ఉపాధ్యాయులు కు మంచిపేరు తేవాలని కోరారు. హెడ్ మాస్టర్ మరియు ఉపాధ్యాయ సిబ్బంది పూర్వ విద్యార్థులు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, గుప్తా, ఉపాధ్యాయులు అయిన .శ్రీనివాసరావు, విశ్వనాథం, వెంకట రావు, షేక్ సలీమ్, గోపి, శ్రీనివాసరావు, నాయుడు, శ్రీనివాసరావు, జగదీశ్వరరావు, లక్ష్మీ , విద్యార్థులు పాల్గొన్నారు.

ఏపీ సీఎం సహాయనిధికి చేరుతున్న విరాళాల వెల్లువ

విశాలాంధ్ర-బొబ్బిలి : నియోజకవర్గ పరిధిలోని బాడంగి మండలం ముగడగ్రామం తరుపున రెండు లక్షల 90వేల రూపాయలు,ముగడ గ్రామ ప్రజలు తమవంతుగా ఒక లక్ష రూపాయలు, మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్ము నాయుడు 30 వేల రూపాయలు, ముగడ గ్రామ సర్పంచ్ చప్ప శివున్నాయుడు రూ20, వేల రూపాయలు,అల్లు తిరుపతి రావు, 25 వేల రూపాయలు, చల్ల సింహాచలం 25 వేల రూపాయలు,చల్ల సత్యవతి (డీలర్) రూ20 వేల రూపాయలు,అల్లు స్వామి నాయుడు పదివేల రూపాయలు,సర్పంచ్ ప్రతినిధి చప్ప సూర్యనారాయణ10 వేల రూపాయలు, రెడ్డి మురళి 10 వేల రూపాయలు, ఎంపీటీసీ మత్స త్రినాథ, ఐదు వేల రూపాయలు, తదితరులు విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి కొరకు ఎమ్మెల్యే శ్రీ ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన)కి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు.

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది

విశాలాంధ్ర-వంగర : సమాజంలో ఉపాధ్యాయవృత్తి ఎంతో పవిత్ర మైనదని, మహోన్నత మైనదని ఎంతో మంది విద్యార్థలను ఉత్తను పౌరులుగా తీర్చి దిద్దిన ఘనత ఉపాధ్యాయులకు చెందుతుందని పలువురు ఉపాధ్యాయులు అన్నారు. వంగర మండల కేంద్రంలో వివేక్ మాస్టర్ మైండ్స్ పాఠశాల ఆవరణలో విశ్రాంత ఉపాధ్యాయులు మాచర్ల హరి నారాయణ మాస్టారు. మత్రాపు అప్పలస్వామి మాస్టారులు ను పలువురు ఉపాధ్యాయులు ఘనం గా సన్మానించి సత్కరించారు. వంగర మండలం కొప్పర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో కొన్ని సంవత్సరాల కిందట హరినారాయణ మాస్టారు అప్పల స్వామి మాస్టారు లు ఉత్త భోదన పద్దతులు ఉపయోగించి భోధన చేసి . ఎంతో మంది విద్యార్థులు ను తీర్చి దిద్దారు అని అన్నారు. ఇందులో పలు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు తో పాటు వివేక్ మాస్టర్ మైండ్స్ ఉపాధ్యాయ సిబ్బంది చక్రపాణి ఈశ్వరరావు నేతాజీ రమేష్ హరిబాబు శంకర్రావు, విశాలాక్షి జ్యోతి అరుణ పద్మ తదితరులు పాల్గొన్నారు.

23 వరకు పంట నమోదు అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

ఏడిఏ మజ్జి శ్యాంసుందర్

విశాలాంధ్ర-బొబ్బిలి: ఖరీఫ్ సీజన్ 2024 ఈ పంట నమోదు ఈ నెల 23 వరకు అవకాశం ఉన్నదని ఇంకా ఎవరైనా రైతుకు పంట నమోదు చేయించుకోలేకపోయినా ఈ నెల 23 లోగా నమోదు చేసుకోవాలని ఈపంట నమోదు వలన రైతులు కు అనేక ఉపయోగాలు ఉన్నాయని అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏడిఏ మజ్జి శ్యాంసుందర్ పిలుపునిచ్చారు. పంట ఉత్పత్తి మద్దతు ధరకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొనుటకు ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే నష్టపరిహారం పొందుటకు, బ్యాంక్ రుణాలు వడ్డీ మాఫీ పొందుటకు, బ్యాంక్ రుణాలు పొందుటకు,అన్నదాత సుఖీభవ లబ్ధి పొందుటకు,ప్రభుత్వ పథకాలు అన్ని ఈ పంట నమోదు తో మాత్రమే లింక్ అయ్యిఉంటాయని ఏడిఎ మజ్జి శ్యాంసుందర్ తెలిపారు.

మెరుగైన పర్యావరణం కోసం అనుసరించవలసిన జీవన శైలి"

విశాలాంధ్ర-గరివిడి : కేంద్ర ప్రభుత్వం దేశ అభివృద్ధిలో యువతను భాగస్వామ్యం చేసే దిశగా నిర్వహిస్తున్న యువమంథన్ లో భాగంగా, గరివిడి శ్రీవేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం, పశువైద్య కళాశాలలో గురువారం నాడు నమూనా ఐక్యరాజ్యసమితి (మోడల్ యూ.ఎన్) కార్యక్రమం నిర్వహించినట్టు కళాశాల అధిపతి, అసోసియేట్ డీన్ ప్రొఫెసర్ మక్కెన శ్రీను తెలియజేసారు. ఇందులో భాగంగా కళాశాల విద్యార్థులు ఐక్యరాజ్యసమితి సాధారణ సభ నమూనాలో సమావేశం జరిపి, "మెరుగైన పర్యావరణం కోసం అనుసరించవలసిన జీవన శైలి" అనే అంశం పై చర్చ జరిపారు. ఇందులో పాల్గొన్న విద్యార్థులు, ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి, అంతర్జాతీయ పర్యావరణ నిపుణులు, వివిధ దేశాల శాశ్వత ప్రతినిధులు గా వ్యవహరించి చర్చించారు. తాము ప్రాతినిధ్యం వహించే దేశాల పారిశ్రామిక విధానాలు, అంతర్జాతీయ సంస్థలద్వారా తమ దేశం ప్రపంచ పర్యావరణ పరిరక్షణకు చేస్తున్న సేవ, తమ ప్రత్యర్థి దేశాలు ఈ ప్రయత్నాలకు అడ్డం పడుతున్న తీరు పై ఆరోపణలు, తమ దేశంలో పెరిగుతున్న సోలార్ విద్యుత్ వినియోగం, తమ దేశప్రజల సమగ్ర ప్రయోజనాలు తదితర అంశాలు స్పృశించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల విద్యార్థి వ్యవహారాల అధికారి డా. సుధారాణి సమన్వయం చేయగా, ఇతర అద్యాపకులు డా. రవికుమార్, డా. మురళిదర్, డా ఇక్బాల్ హైదర్, డా రాజీవ్ తదితరులు విద్యార్థులకు మార్గదర్శనం, ప్రసంగాల రూపకల్పన, పదిరోజుల అభ్యాసం (రిహార్సలస్) తదితర భాద్యతలు నిర్వహించారు. ఈ కార్యక్రమ వివరాలు, విశ్వవిద్యాలయ ప్రధాన కార్యాలయానికీ, అలాగే కేంద్రప్రభుత్వ పథకం యువమంథన్ (న్యూడిల్లీ) వారికి కూడా సమర్పించారు.

సింగవరం లో గ్రామ సందర్శన

విశాలాంధ్ర-డెంకాడ: ప్రతి గురువారం నిర్వహించవలసిన గ్రామ సందర్శన కార్యక్రమాన్ని ఈవారం శుక్రవారం సింగవరం గ్రామంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో డిడి స్వరూప రాణి"ఒక ప్రకటనలో తెలిపారు కావున సంబంధిత శాఖ అధికారులు వారి వద్ద ఉన్న సమాచారంతో తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

గ్రంధాలయాం ద్వారా విద్యార్థులు అభివృద్ధి చెందాలి

ఎస్సై దామోదరరావు

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి ఆదర్శ డిగ్రీ కళాశాల దగ్గర గల ప్రభుత్వ బాలికల వసతి గృహం ఆవరణలో ఆశయ యూత్ అసోషియేషన్ , ఆశయ రూరల్ లైబ్రరీ సెషన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన గ్రంధాలయం ఏర్పాటుచేశారు. రామసాయి సహకారంతో పదివేల పుస్తకాలు అందించారు ఇందులో స్వామి వివేకానంద పుస్తకాలు కాంపిటీషన్ పుస్తకాలు వంటివి అందు బాటులో వుంచారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చీపురుపల్లి ఎస్ఐఎల్. దామోదర రావు మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలు ద్వారా విజ్ఞానం పొందాలని మిమ్మల్ని మీరే మర్చుకోవాలన్నారు. మొబైల్ ఫోన్లు చూడడం తగ్గించుకోవాలని విద్యార్థులకు సూచించారు. మీ జీవితానికి ఒక మార్గదర్శి గా ఉండాలని, ప్రణాళికలతో ఉన్నతమైన స్థానానికి చేరుకోవాలని, పుస్తకాలు పఠనం రోజుకు రెండు గంటలు చదవాలని వాటి ద్వారా మానసిక వికాసం దొరుకుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డొల నాగరాజు, ఆశయ సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ, హాస్టల్ వార్డెన్ యశోద, అశయ సెక్రటరీ యం. లక్ష్మణరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

పండగను తలపించిన నిమజ్జన వేడుకలు

విశాలాంధ్ర-చీపురుపల్లి : గణపతి నవరాత్రులు ముగిసిన అనంతరం చీపురుపల్లి పట్టణంలో నిర్వహిస్తున్న గణనాధుని నిమజ్జన ఊరోగింపులు పట్టణములో పండగ వాతావరణాన్ని తలపిస్తున్నాయి. వీధుల వారీగా ఏర్పాటు చేసిన భారీ గణనాధుల వినాయక ఊరేగింపులతో పాటు పలు ప్రాంతాల నుండి తీసుకువచ్చిన వివిధ కళారూపాలు ప్రదర్శనతో చీపురుపల్లి పట్టణంలో పండగ వేడుక కనిపిస్తుంది. ప్రత్యేకించి కోలాటం, తప్పెటగుళ్ళు, డిజె దాన్సులు, కర్ర సాములు, పులి వేషాలు, వివిధ రకాల కళారూపాల ప్రదర్శనతో బాణాసంచాల కాల్పులతో జన సందోహం మధ్య జరుగుతున్న వేడుకలు చీపురుపల్లిలో ఘనంగా పండగ వాతావరణాన్ని తలపిస్తున్నాయి. చీపురుపల్లిలో ప్రతి ఏడాది నిర్వహించిన శ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి జాతర, నాగుల చవితి ఉత్సవాల మాదిరిగానే గణనాథుని నిమజ్జన వేడుక సంబరాలు జరగడం గమనార్హం. పట్టణంలోని విజయ కాలనీ, శివరాం రోడ్, రిక్షా కాలనీ, రామాంజనేయ కాలనీ, కొత్త గౌడ్ వీది, అగ్రహారం, తదితర ప్రాంతాల గణనాథులు ఒక్కసారిగా చీపురుపల్లి పట్టణంలో పురవీధుల గుండా నిమజ్జన ర్యాలీలు నిర్వహించడంతో పండగ వాతావరణం తలపించింది. వీధుల వారీగా యువతి యువకులతో పాటు మహిళలు పురుషులు సైతం నిమజ్జన వేడుకల్లో పాల్గొని ఉత్సాహంగా నృత్యాలు చేశారు. బాణాసంచా కాల్పులతోపాటు విద్యుత్ దీపాలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నిమజ్జన వేడుకల్లో ఇటువంటి అపస్మృతులు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

అట్టాడ లేఅవుట్ పై పూర్తిస్థాయి చర్యలు తీసుకోవాలి

అట్టాడ గ్రామ సర్పంచ్ అమ్మన్న దొర డిమాండ్

విశాలాంధ్ర-జామి: తమ గ్రామం లో భారీ లేఅవుట్ వేయడమే కాకుండా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి ప్రహరీ నిర్మించిన లే అవుట్ దార్లపై చర్యలు తీసుకోవాలని మండలంలోని అట్టాడ గ్రామ సర్పంచ్ పోతల అమ్మన్నదొర డిమాండ్ చేశారు. దాదాపు 33 ఎకరాలకు పైగా కొనుగోలు చేసి వేసిన లే అవుట్ దారులు ప్రభుత్వ భూములను కూడా కబ్జా చేయడం చాలా దారుణం అన్నారు. ఈ విషయమై ఇప్పటికే పోరాడుతున్నానని తెలిపారు. ప్రభుత్వ భూమిని కాపాడడం ఒక గ్రామ సర్పంచ్ గా తన బాధ్యత అని తెలిపారు. తాను ఇచ్చిన ఫిర్యాదులపై ఇప్పటికే స్పందించిన రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూములు ఉన్నచోట బోర్డులను పాతడం జరిగిందన్నారు. ఆయా చోట్ల లేఅవుట్దారులు వేసిన ప్రహరీ గోడను పూర్తిస్థాయిలో కూల్చలేదన్నారు. అలాగే లేఅవుట్కు అవసరమైన వాటర్ ట్యాంక్ ను నిర్మించిన ప్రదేశం అంతా పూర్తిగా ప్రభుత్వ స్థలమని, అక్కడ కూడా సర్వే చేసి ప్రహరీని తొలగించాలని డిమాండ్ చేశారు. తూతూ మంత్రంగా చర్యలు తీసుకుంటే ఊరుకునేది లేదన్నారు. నిబంధనల ప్రకారం పూర్తిస్థాయిలో ప్రభుత్వ స్థలాన్ని గుర్తించిన చోట ప్రహరీని తొలగించాలని కోరారు.

బాడంగిలో పంట నమోదు కార్యక్రమం

విశాలాంధ్ర-బాడంగి: ప్రస్తుతం మండలంలో పంట నమోదు కార్యక్రమం జరుగుతుందని వ్యవసాయ అధికారి శిరీష. తెలిపారు. అందరి రైతులకి ప్రతి సంవత్సరం ఖరీఫ్లో తప్పకుండా తమ యొక్క పంటను రిజిస్టర్ చేసుకోవాలని కోరారు .అదేవిధంగా రైతు సేవాకాంద్రాలను సందర్శించి వ్యవసాయ సహాయకులు ద్వారా తమ యొక్క పంటను రిజిస్టర్ చేయించుకుంటారు అయితే ఈ రిజిస్టర్ చేసుకున్న పంటను తప్పనిసరిగా మీ యొక్క ఓటీపీ ద్వారా గాని వేలిముద్రలు సేకరించి గాని ఈకే వేసి చేసుకోవాల్సి ఉంది .అందువలన ప్రతి రైతు తమ దగ్గర్లోని రైతు సేవా కేంద్రంలోని వ్యవసాయ సహాయకులు సందర్శించి తప్పకుండా ఈ కేవైసి చేసుకోవాల్సిందిగా కోరుచున్నాము. ఈ కేవైసీ చేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వం వారి తరపున వచ్చే అనేక రాయితీలు అనగా పంటల భీమా ధాన్యం కొనుగోలు ప్రకృతి వైపరీత్యాల వలన ఏమైనా పంట నష్టం జరిగినా ఈ నమోదు రైతులకు ఈ కేవైసీ చేసుకున్న రైతులకు మాత్రమే ఈ లభ్యత వర్తిస్తుంది. అందువలన ప్రతి రైతు ఈ విషయాన్ని గమనించి దగ్గరలోని రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి మీ యొక్క ఈకేవైసీని చేసుకోవాల్సిందిగా కోరుచున్నాము. ప్రభుత్వం వారు ఈ నెల 23 వరకు మాత్రమే సమయము ఇచ్చి ఉన్నారు అందువలన అందరూ కూడా ఈకేవైసీ చేసుకోవాల్సిందిగా ఆమె కోరుతున్నారు.

స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ పై ప్రజాభిప్రాయ సేకరణ చేయాలి

ప్రతి జిల్లాకు విజన్ డాక్యుమెంట్

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్

విశాలాంధ్ర -విజయనగరం: రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధి లక్ష్యాలతో రూపొందించి విడుదల చేయనున్న స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్పై జిల్లా స్థాయిలో వివిధ వర్గాల వారితో చర్చించి వారి అభిప్రాయాలు సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ ప్రసాద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గ్రామ పంచాయతీ, మండల, మునిసిపాలిటీ, జిల్లాల వారీగా విజన్ డాక్యుమెంట్లను రూపొందించడం జరుగుతోందన్నారు. వీటిపై సెప్టెంబరు 21 నుంచి అక్టోబరు 5వ తేదీ వరకు ఆయా జిల్లాల్లో ప్రజా ప్రతినిదులు, పారిశ్రామిక, వాణిజ్య, రైతు సంఘాలతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర స్థాయిలో నవంబరు 1న స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్ను విడుదల చేయడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ రూపకల్పనపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చర్చించారు. సెప్టెంబరు 30 నాటికి మండల స్థాయిలో, అక్టోబరు 15 నాటికి జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం కావాలని సి.ఎస్. చెప్పారు. ప్రతి జిల్లాకు అభివృద్ధికి అనుకూలమైన అంశాలను గుర్తించి వాటి ఆధారంగా విజన్ డాక్యుమెంట్ను రూపొందించాలన్నారు. విజన్ డాక్యుమెంట్ అమలులో భాగంగా ఐదేళ్ల కార్యాచరణ ప్రణాళికపై కూడా చర్చించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ శాఖ వారీగా భవిష్యత్ అభివృద్ధి లక్ష్యాల సాధనపై కార్యాచరణ ప్రణాళిక వుండాలన్నారు. ముఖ్యంగా తీరప్రాంత జిల్లాల్లో మత్స్య పరిశ్రమ ద్వారా వృద్ధికి గల అవకాశాలపై దృష్టి సారించాలని సూచించారు. బ్లూ ఓషన్ ఎకానమీలో భాగంగా సముద్రంలో లభించే వనరులను వినియోగించుకొని అభివృద్ధి అవకాశాలను అందిపుచ్చుకోవలసి వుందన్నారు. కలెక్టర్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్, జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్, ముఖ్య ప్రణాళిక అధికారి పి.బాలాజీ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

విజయ మోహన్ మాస్టారుకు సత్కారం

విశాలాంధ్ర-తెర్లాం: ఈ ఏడాది అంతర్జాతీయ ఆంగ్ల భాష ఉపాధ్యా యుల సంఘం నుండి జాతీయస్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు అందుకున్న మింది విజయ మోహన్ రావు మాస్టారును తెర్లామ్ ,బాడంగి మండలాల ఇంగ్లీష్ ఉపాధ్యాయులు గురువారం ఉదయం స్థానిక తెర్లాం జడ్పీహెచ్ స్కూల్లో ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ ఎస్.ఎస్.ఏం.రమేష్ మాట్లాడుతూ విద్యార్థులలో ఆంగ్ల భాష పట్ల ఆసక్తి, అభిరుచి కలగ చేసేందుకు విజయ మోహన్ రావు వినూత్న బోధన పద్ధతులను అనుసరిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా అభ్యసనలో వెనుకబడిన విద్యార్థుల్లో ఆంగ్ల భాష పట్ల భయాన్ని పోగొట్టేందుకు లాంగ్వేజ్ గేమ్స్, స్పెల్ బి వంటి పోటీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ మోహన్ రావు ను మెమోంటో, శాలువా లతో ఇంగ్లీష్ టీచర్లు సత్కరించారు. అని పలు ఉపాధ్యాయులు తెలిపారు.

సీతం కళాశాలలో ఎన్ సి సి సెలక్షన్స్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: స్థానిక గాజులరేగ పరిధి లో గల సీతం కళాశాలలో2(ఆంధ్ర) సీ.టి.ఆర్, ఎన్.సి.సి, విశాఖపట్నం ఆధ్వర్యంలో బాల, బాలికల ఎన్.సి.సి ఎన్రోల్మెంట్ సెలక్షన్స్ నిర్వహించబడ్డాయి. 2(ఆంధ్ర) సీ.టి.ఆర్ ఎన్.సి.సి కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ తపస్ మండేల్ ఆధ్వర్యంలో ఈ సెలెక్షన్స్ జరిగాయి.ఈ సెలెక్షన్స్ లో 1.6 కిలోమీటర్ల రన్నింగ్, 100 మీటర్ల రన్నింగ్, రాత పరీక్ష, మరియు వ్యక్తిగత ఇంటర్వ్యూల ఆధారంగా ఎంపిక చేయటం జరిగింది. మొత్తం 150 మంది బాల, బాలికలు ఈ ఎంపికలో పాల్గొన్నారు.ఈ సెలెక్షన్స్ లో 2(ఆంధ్ర) సీ.టి.ఆర్ ఎన్.సి.సి కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ తపస్ మండేల్, సీతం డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి. రామమూర్తి, లెఫ్టినెంట్ వరలక్ష్మి, లెఫ్టినెంట్ ప్రశాంత్, సి.ఎస్.ఓ. సత్యనారాయణ, పిడి మహేశ్వరరావు, వైద్య అధికారి డాక్టర్ శ్రీనివాస రావు, ఎన్ సి సి పి ఐ స్టాఫ్, క్యాడట్స్ పాల్గొన్నారు.